

# బోనం.. వైభవం

## పాతబస్తీ, గోల్కొండ, అబిడ్స్‌లో భక్తి శ్రద్ధలతో ఆషాఢ మాసం బోనాలు

పాతబస్తీతోపాటు గోల్కొండ, అబిడ్స్‌లో ఆదివారం బోనాల జాతర ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు..యువకుల కేరింతలు..పోతురాజుల నృత్యాలు.. అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు..ఆడపడుచుల బోనాలు..అమ్మవారికి తొట్టెల సమర్పణ తదితర కార్యక్రమాల మధ్య వేడుకలు జరిగాయి. మహిళా భక్తులు తెల్లవారు జామునుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. పాతబస్తీలో బోనాల జాతర ఉత్సవాలకు దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పటిష్టమైన భద్రతా చర్యల మధ్య పాతబస్తీలో ఆదివారం బోనాలు ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ బోనాల జాతర వేడుకలలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పార్టీల నాయకుల రాకతో దేవాలయాలన్ని కిక్కిరిసి పోయాయి.



## అమ్మవారిని దర్శించుకున్న మంత్రి తలసాని



సుల్తాన్‌బజార్: బోనాల పండుగను పురస్కరించుకుని గౌలిగూడ మహాంకాళి ఆలయంలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, రాంచందర్ రాజు, మమతా సంతోష్‌గుప్తా, శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.



గ్రేటర్ మేయర్ గద్వాల విజయ లక్ష్మీకి పట్టు వస్త్రాలు అందజేస్తున్న గౌలిపురా కోట మైసమ్మ దేవాలయం కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆనంద్ రావు



భాగ్యలక్ష్మీ అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసి పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని, మధుసూదన్ యాదవ్







బోనాల ఉత్సవాల్లో పూజలు నిర్వహించిన మంత్రి తలసాని, నందకిశోర్ వ్యాస్ బిలాల్, ఆనంద్‌గౌడ్



బోనాల ఉత్సవాల్లో పూజలు చేసిన రాష్ట్ర భజరంగ్‌సేన అధ్యక్షులు లచ్చుగుప్తా



అమ్మవారికి పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు ఆశిష్‌కుమార్ యాదవ్



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ముత్యాల గోవింద్‌రాజులు



బంగారు ముత్యాలమ్మ బోనాల జాతరలో పాల్గొన్న గవర్నర్ బండారు దత్తాత్రేయ, జెట్టి గోపాల్, బుద్దం అర్జున్‌యాదవ్‌లు



నేతాజీనగర్ బోనాల ఉత్సవాల్లో పూజలు చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జహీర్ లలాని



మంత్రి తలసానికి పూల మాలలు వేస్తున్న అంబారి



దర్బార్ మైసమ్మను దర్శించుకుంటున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



కోట మైసమ్మ దేవాలయంలో బీజేపీ గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఉమామహేంద్ర పూజలు



మీరాలంమండి అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసి పూజలు నిర్వహిస్తున్న మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్



ఉప్పుగూడ మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న డిప్యూటీ మేయర్



మాతేశ్వరి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



ఇమాంపురా ఎన్‌బీఎస్‌లో తొట్టెలకు పూజలు



వీరవనితల వేషాధారణలో బాలికలు



గోల్కొండ కోట మహంకాళీ అమ్మవారికి పూజలు.



పాతబస్తీ పూజలలో పాల్గొన్న ప్రముఖ సింగర్ వరం



గాజులమ్మ తల్లిగా పూజలందుకున్న జియాగూడ మహంకాళి అమ్మవారు



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సత్కరిస్తున్న సుల్తాన్‌షాహీ జగదాంబ దేవాలయ కమిటీ చైర్మన్



ఉప్పుగూడ : బోనం సమర్పించడానికి వెళుతున్న భక్తులు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న సినీ దర్శకులు ఆర్పీ పట్నాయక్



శంకర్‌నగర్ నుండి జగదాంబ ఆలయానికి బోనాలతో వెళ్తున్న భక్తులు



లంగర్‌హౌస్‌లోని దేవాలయాల్లో పట్టువస్త్రాలు సమర్పిస్తున్న జగదీష్ యాదవ్, జీవన్‌సింగ్

## ముగిసిన జాతీయ సదస్సు

నాంపల్లి: నవ్యనాటక సమితి 65వ వార్షికోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సౌజన్యంతో గాంధర్వం–సాధ్యనాత్ సాధ్యం పేరిట రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు వైభవంగా ముగిసింది. ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశానికి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం నృత్యశాఖ ఆచార్య డాక్టర్ అరుణాభిక్షు, ప్రముఖ సంగీత విద్వాంసులు వి.ఆనంద మోహన్ గౌరవ అతిథులుగా హాజరై జాతీయ సదస్సులో తమ ప్రసంగ పత్రాలను సమర్పించిన నృత్య, సంగీత కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఖజానా, గణాంకాల శాఖ ఉప సంచాలకురాలు జి.వసుంధర, ప్రముఖ కవి డాక్టర్ ఆచార్య ఫణీంద్ర ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు.



నృత్య గురువులను సత్కరిస్తున్న డాక్టర్ అరుణాభిక్షు, వి.ఆనంద మోహన్

## నేడు పాతబస్తీలో ఘటాల ఊరేగింపు

చార్మినార్: ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం పాతబస్తీలోఅమ్మవారి ఘటాల పరి సమాప్తి సామూహిక ఊరేగింపు భక్తి శ్రద్ధలతో జరుగనుంది. భాగ్యనగర్ శ్రీ మహంకాళి బోనాల జాతర ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. సామూహిక ఊరేగింపు సందర్భంగా గట్టి బందోబస్తు కొనసాగనుంది. ప్రధాన దేవాలయాల అమ్మవారి ఘటాలు ఈ ఊరేగింపులో పాల్గొననున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అదనపు బలగాలను రప్పించి బందోబస్తు నిర్వహిస్తున్నామని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య తెలిపారు.

**సాయంత్రం 6 గంటలకు చార్మినార్ దాటేటట్లు....**

అమ్మవారి ఘటాల ప్రారంభ ఊరేగింపు సోమవారం సాయంత్రం 6 గంటలకు చార్మినార్ దాటేటట్లు దక్షిణ మండలం పోలీసులు ఇప్పటికే కార్యాచరణను రూపొందించారు. ఈ మేరకు నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్‌తో పాటు దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య ఉత్సవాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు.